## జోనల్ కార్యాలయంలో నేడు 'ప్రజావాణి'

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 : సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో నేడు (సోమవారం) 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం పదిన్నరకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు. ప్రజలు కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జడ్సీ కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం దోహద పడుతుందన్నారు.

### సర్కిల్ కార్యాలయంలోనూ..

సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీ సుధాంష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలు తీర్చడానికి అని, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కార మార్గం చూపడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ప్రజావాణిలో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతీ వారం సోమవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి ఉంటుందని తెలిపారు.



స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆదివారం అన్నదానం చేశారు. రోడ్ల పక్కన ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులకు భోజనం సమకూర్చామని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నేహా, అఖిల్, ఇర్ఫాన్, సరస్వతి, బాలాజీ, వంశీ, గౌతమ్, తులసీకృష్ణ, ఆదిత్య, రాహుల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

– బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 11

# కాలనీ పరిసరాల్లో గస్తీ పెంచాలి



చాచానెహ్రూ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 11 : ప్రజలను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని చాచానెహ్రూనగర్ డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ రాత్రివేళల్లో బయటి వ్యక్తులు కాలనీ పరిసరాలలోకి వచ్చి మద్యం, గంజాయి సేవించి తమను ఇబ్బంది పెడుతున్నారని, ఇండ్లలో నుండి బయటకు రావాలంటేనే భయపడుతున్నామని ఆయనకు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ పరిసరాలలో గస్తీ పెంచాలని గాంధీనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి ని ఆదేశించారు. అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని, రాత్రివేళ ఎవరైనా మద్యం సేవించి, ప్రజలను ఇబ్బందిపెట్టే వారు రోడ్లపై కనపడితే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, అబ్బాస్, బస్తీ అధ్యక్షుడు అచ్చా నర్సింగ్‌రావు, సంపత్, భీమ్‌రావు, లక్ష్మణ్, స్వామిదాస్, నర్సింహ, మురళి, వెంకట్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడి కుటుంబానికి పరామర్శ..



చాచానెహ్రూనగర్‌కు చెందిన బీజేపీ నాయకులు వై.శ్రీనివాస్, వై.సురేశ్‌కుమార్, జర్నలిస్ట్ వై.బలరామ్‌ల తల్లి వై.రాజమణి ఇటీవల మరణించారని తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం వారి నివాసానికి వెళ్లారు. సురేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆదివాసీ విద్యార్థి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



ఆదివాసీ విద్యార్థి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 : ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ను పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను ఉన్నతమైన ఆలోచనలను రేకెత్తించేలా రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మామిడాల మల్లేశ్, సభ్యులు విజయ్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో.. నేరాల నియంత్రణ



జవహర్ రైల్వే కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లాస్యనందిత, బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 11 :నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అన్నారు. ఆదివారం ఆరో వార్డులోని జవహర్ రైల్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన కాలనీ వాసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చంద్రగిరి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు డ్రైనేజీ, నీటి సరఫరాకు సంబంధించిన అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెహర్ ప్రసాద్, మహేశ్, చంద్రశేఖర్, కార్తీక్, కన్యాకుమారి, రమేశ్, సుధాకర్, శ్రీనివాస్ మూర్తి, మురుగేషన్, గోపాలకృష్ణ, జగదీశ్ పాల్గొన్నారు.

## బాలికా విద్యకు చేయూతనిస్తాం



విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న ఆర్‌సీహెచ్ఎన్ సభ్యులు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 11 : బాలికా విద్యకు రోటరీ క్లబ్ చేయూతనిస్తుందని రోటరీ క్లబ్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ (ఆర్‌సీహెచ్ఎన్) ఆధ్వర్యంలో తెలంగాలలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఆదివారం అమీర్‌పేట్‌లోని సిస్టర్ నివేదిత స్కూల్‌లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఆర్‌సీహెచ్ఎన్ – వెల్జన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త ఎం. హరిహర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బుసిరెడ్డి శంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1964లో ప్రారంభమైన రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ (ఆర్‌సీహెచ్ఎన్) తనదైన సేవా కార్యక్రమాలతో దూసుకుపోతోందన్నారు. సైకిళ్ల పంపిణీతో పాటు రూ. 25 లక్షల వ్యయంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఆర్‌సీహెచ్ఎన్ – వెల్జన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త ఎం.హరిహర ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటికే 500 సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీహెచ్ఎన్ అధ్యక్షుడు సాగి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ ఎస్.మణికందన్, రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు జనార్దన్‌రావు పాల్గొన్నారు.

## బడ్జెట్లో 1000 కోట్ల నిధులు కేటాయించాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి11 : బడ్జెట్లో ఉస్మానియా యూనివర్సిటీ సమగ్రాభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి, పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ నెల్లి సత్య అన్నారు. శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి 500 కోట్ల నిధులను కేటాయిస్తున్నామని వారు తెలిపారన్నారు. ఆ నిధులు ఓయూ ఉద్యోగుల జీతాలకు కూడా సరిపోవని, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసి నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలన్నారు. విద్యారంగానికి గత ప్రభుత్వం 6 శాతం నిధుల కేటాయించిందని, తాము అధికారంలోకి వస్తే 15 శాతం నిధులు కేటాయిస్తామని తెలిపారని, కేటాయించింది మాత్రం 11.3% మాత్రమే అన్నారు. నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను పటిష్ఠ పరుచాలని ఆయన డిమాండ్ చేశారు.



ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి, పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ సత్య



సేవలకు గుర్తింపు..

నిరుపేదలకు మేగ్నస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్న డాక్టర్ సింగం శ్రీనివాస్‌ను విశ్వగురు–2024 అవార్డు వరించింది. నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి ఈ.వి.వేణుగోపాల్ చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీమ్ కోర్టు న్యాయవాది నేరెళ్ల మల్యాద్రి పాల్గొన్నారు.

– అమీర్‌పేట్, ఫిబ్రవరి 11



పవర్ బోర్ ప్రారంభం

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఓల్డ్ గ్యాస్ మండీ, నల్లగుట్టలోని హనుమాన్ వ్యాయామశాల ప్రాంతాల్లో పవర్ బోర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో పర్యటించిన కేంద్రమంత్రి స్థానికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ వ్యాస్, చీర శ్రీకాంత్, పులి మదన్, నితీశ్ బోలే, మనోజ్ ఉపాధ్యాయ, అఫ్జల్, శ్రీనివాస్, అనీష్ వర్మ, శ్రీనివాస్ గౌడ్, నరేంద్ర పాల్, సందీప్ వర్మ, శ్రీనివాస్, ధన్‌రాజ్, నిర్మల, కల్యాణి, అశ్విని, కోమల్ పాల్గొన్నారు.

– బేగంపేట్, ఫిబ్రవరి 11

## సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



బైతుమాల్ ఆర్గనైజేషన్ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, ఫిబ్రవరి11 : ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. ఆదివారం మహ్మద్ గూడలో బైతుమాల్ ఆర్గనైజేషన్ వారికి కార్పొరేటర్ సామల హేమ లక్ష రూపాయల వరకు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బైతుమాల్ ఆర్గనైజేషన్ సొంత భవనం నిర్మాణానికి సాయం అందించానని తెలిపారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం మత పెద్దలు కార్పొరేటర్ హేమను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బైతుమాల్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ మహ్మద్ మొయినుద్దీన్, కరీంఉద్దీన్, కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్, చిచ్చా, చిట్టి పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతకు ట్రోఫీ అందజేత




విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న పల్లవి ఫౌండేషన్ చైర్మన్ కొమురయ్య

బొల్లారం,ఫిబ్రవరి 11 : కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం కంటోన్మెంట్ పార్కు క్రీడామైదానంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్కా కొమురయ్య విజేతగా నిలిచిన జేపీసీ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు పురస్కారం అందజేశారు. రన్నర్‌గా నిలిచిన సూపర్ కింగ్స్ జట్టుకు రూ.15వేలు, మూడు, నాలుగవ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.10 వేలు, రూ.5వేలు నగదు పురస్కారాలతో పాటు ట్రోఫీ అందజేశారు.


## వారాసిగూడలో వాహనాల తనిఖీలు



వారాసిగూడ నుంచి టర్నింగ్ పాయింట్ వెళ్లే రోడ్డు వద్ద తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి11 : వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి వారాసిగూడ నుంచి టర్నింగ్ పాయింట్‌కు వెళ్లే రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానం ఉన్న వాహనాలు, నంబర్ ప్లేటు సరిగా లేని వాహనాలు, పెండింగ్ చాలానాలు ఉన్నా, హెల్మెట్ లేకున్నా, పొల్యూషన్ పత్రాలను అడిగి తీసుకున్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అలాగే వాహనాలపై ముగ్గురు వెళ్లినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్



సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు, నాయకులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి11: సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఐదు రోజుల నుంచి లీగ్ దశలో 30 టీమ్స్ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల నుంచి పాల్గొన్నాయి. శనివారం రెండు టీంలు తార్నక డివిజన్, మరోటి ఉస్మానియా యూనివర్సిటీ 11, సీతాఫల్‌మండి డివిజన్ నుంచి, ఏఎన్‌సీసీ 11టీమ్ , సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఇరు జట్లు వచ్చే వారం నుంచి జరిగే ఫైనల్స్‌లో పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ సికింద్రాబాద్ అసెంబ్లీ కో – ఆర్డినేటర్ అభిషేక్ ముదిరాజ్ టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి చందర్, సాయిమధుకర్, కిశోర్, పవన్, రవి, చక్రధర్, కార్తిక్, రాజేందర్, సందీప్ పాల్గొన్నారు.

# 22 నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 11 : బోయిన్‌పల్లిలోని వేంకటేశ్వర స్వామి 22వ బ్రహ్మోత్సవాలను ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 27 వరకు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 26న భారీ శోభాయాత్ర జరుగనుండగా, 20 నుంచి 21 వరకు అధ్యాయ ఉత్సవాలు జరుగనున్నాయని ఆలయ సలహాదారుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలోని ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యుడు నారాయణ మాట్లాడుతూ.. 22 నుంచి ఫిబ్రవరి 27 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు, 26న భారీ శోభాయాత్ర, కల్యాణం రోజు స్వామి వారికి సారె సమర్పణ, నిత్యాన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. స్వామివారికి సేవ చేయాలనేకునే వారు కమిటీ సభ్యులకు తమ పేర్లు ఇవ్వవలసిందిగా జంపన ప్రతాప్ సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, శానిటేషన్ కార్యక్రమాలు కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతామని చెప్పారు. పాలకవర్గంతో పాటు ఆలయాధికారులు పోలీస్ సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహిస్తామని స్పష్టంచేశారు. అంతకుముందు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రూమండ్ల నారాయణ, లక్ష్మణ్, చింతకింది జగన్నాథం, రామ్మోహన్ రావు, మోహన్ రావు, ఆత్మనంద రెడ్డి, సాంబశివరావు, నర్సింగరావు, పెంటరెడ్డి, సుధీర్, ఆలయ అర్చకులు పవన్ స్వామి, దీపక్ స్వామి, శ్రీధర్ స్వామి పాల్గొన్నారు.



పోచమ్మ ఆలయంలో పూజలు

బోయిన్‌పల్లి బాపూజీనగర్ పోచమ్మ ఆలయంలో ఆదివారం పూజలు, హోమాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ విచ్చేసి పూజలు చేశారు. కొత్తగా నిర్మిస్తున్న ఆలయంలోని అమ్మవారి విగ్రహానికి సాకపోసి, కొబ్బరికాయ కొట్టి పుర వీధుల గుండా తిప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కల్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, రామారావు, శంకర్, దుర్గయ్య, కొముర‌య్య, మల్లేశ్ పాల్గొన్నారు.

– కంటోన్మెంట్, ఫిబ్రవరి 11

## గృహ జ్యోతి పథకంపై సర్వే .. లబ్ధిదారుల వివరాలు సేకరణ



లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి11: గృహ జ్యోతి పథకాన్ని సద్వియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో అవసరమైన పత్రాలను ప్రజల వద్ద నుంచి సేకరిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు ఆటోలో మైక్ ద్వారా ప్రచారం చేశారు. ఆరు రోజులుగా సీతాఫల్‌మండి విద్యుత్ కార్యాలయ అధికారి ఏఈ శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలతో ఇంటింటికీ వెళ్లడంతో పాటు, ఆటోల్లో అధికారులు మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. లబ్ధిదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని సీతాఫల్‌మండి లైన్‌మెన్ హరికృష్ణ తెలిపారు. అర్హులైన వారు ఆధార్ కార్డ్, కరెంట్ బిల్, తెల్లరేషన్ కార్డ్ ఇంటి దగ్గరకు వచ్చే అధికారులకు చూపించాలని కోరారు.

### బన్సీలాల్‌పేట్‌లో..




బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 11 : గృహజ్యోతి పథకం లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఆదివారం విద్యుత్ శాఖ సిబ్బంది పద్మారావునగర్ నగర్ సెక్షన్ పరిధిలోని భోలక్‌పూర్‌తో పాటు పలు బస్తీల్లో వినియోగదారుల కోసం శిబిరాలను నిర్వహించారు. విద్యుత్ బిల్లు, ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్ వివరాలను నమోదు చేసుకున్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యను పరిష్కరిస్తాం



డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యపై బస్తీ వాసులతో సమావేశమైన నాయకులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి11 : సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొండల్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. కిరాయిలు కట్ట లేక పేదలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఆదివారం సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ దృష్టికి బస్తీ వాసులతో కలిసి కొండల్ తీసుకుపోయారు. సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కొండల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బస్తీ వాసులు అమర్‌నాథ్, కన్నా, ఇజాక్, శ్యాం, శాంతమ్మ పాల్గొన్నారు.



కాంగ్రెస్ కమిటీ నియామకం

బౌద్ధనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీని ఆదివారం డివిజన్ అధ్యక్షుడు జామ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నియమించారు. సికింద్రాబాద్‌లో పార్టీ పటిష్టతకు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ నేతృత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా హరి గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్, కోశాధికారిగా మధుకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కిరణ్‌కుమార్, మహేశ్‌కుమార్, సెక్రెటరీలుగా శ్యామ్, రాము, నవీన్, మహేశ్, నర్సింగ్, ప్రతీష్ లను నియమించినట్లు నాయకులు ప్రకటించారు.

– సికింద్రాబాద్, ఫిబ్రవరి 11

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 11: బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దామని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో 13న నల్గొండలో జరిగే పార్టీ బహిరంగ సభ ఏర్పాట్లపై నాయకులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పరశురాం రెడ్డి, అంజయ్య, ఉపేందర్ రెడ్డి, రాముయాదవ్, అనిల్‌కిశోర్, జీకే హన్మంతరావు, పరమేశ్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివకుమార్, అనిల్, అతిక్ పాల్గొన్నారు.



## శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీమతి రమణి సిద్ధి ఆధ్వర్యంలో 'నెలనెల కళారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కర్ణాటక గాత్రకచేరి, అన్నమాచార్య, రామదాసు, మీరాబాయి, పురందరదాసు, తులసీదాసు సంకీర్తనలను అక్షర, ఆధ్య, శ్రావ్య, మౌక్తిక ఆలపించారు. అదేవిధంగా కూచిపూడి నృత్యంలో భాగంగా ఆనంద నర్తన, భజమానస, మూషికవాహన, ముద్దుగారే యశోద, అదిగో అల్లదిగో, కృష్ణ తరంగం, శివ తాండవం ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమం లో శాన్వీ, గీత, భవ్య, ఇందు, సాహితి, మోక్ష, గోపిక పాల్గొన్నారు.

– ఉప్పల్, ఫిబ్రవరి 11